విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 148 | గురువారం 1. 10. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

# సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభ
- “ ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా ఆనాడు నిజాం నవాబుకు పేరుంటే..
- ఇవాళ కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని, సిరిసిల్ల ప్రజల ఓట్లను సొమ్ముగా మార్చుకున్నారు.
- వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించారు.
- కేటీఆర్‌ను అమెరికా నుంచి దిగుమతి చేసి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు.
- 2009 నుంచి 2026 వరకు ఆరుసార్లు ఇక్కడి ప్రజలు గెలిపించారు.
- అయినా.. ఎందుకు నేత కార్మికుల ఆత్మహత్యలు ఆపలేకపోయారు?
- గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారు?
- మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదు.
- ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం.. మీ గురించి ఆలోచన చేసిందా?
- సామాజిక సమస్యలకు నిలయంగా సిరిసిల్ల మారింది.
- కార్మికుల కన్నీళ్లు, సంఘాల ఆందోళనలకు నిలయంగా మారింది.
- సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారలేదు.. మార్చారు.
- సిరిసిల్ల అంటే సిరులకు నిలయం అని అర్థం. ధైర్యం, దైవం కలిసి..
- నేత కార్మికులు, గీత కార్మికులను ఆదుకుంటామన్నారు..
- ఏవీ చేయలేదు. వేములవాడ శివయ్య, భద్రాద్రి రామయ్యకు శఠగోపం
- రెండున్నర సంవత్సరాల ప్రజాపాలనలో రూ.1731 కోట్లు ఇచ్చాం.



# రాజస్థాన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి

## మాజీమంత్రి హరీశ్‌రావు

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో విఫలం
- ఒకవైపు కరెంటు లేక రైతుల పంటలు కళ్లెదుటే ఎండిపోతుంటే, విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం
- “మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌కు కావాల్సిన బొగ్గు మన సింగరేణి గనుల్లోనే ఉంది.
- నడపడానికి కావాల్సిన నీళ్లు పక్కనే ఉన్న గోదావరి నుంచే పుష్కలంగా అందుతాయి.
- 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు కట్టబెట్టేలా జాయింట్ వెంచర్ ఒప్పందం
- మన బొగ్గు, మన నీళ్లు, మన ప్రాంతంలో తయారయ్యే కరెంటుపై హక్కు తెలంగాణదే కదా.
- తెలంగాణ ప్రజల ఆస్తి సింగరేణి... అలాంటి సింగరేణి విద్యుత్‌ను, పెట్టుబడిని రాజస్థాన్ అభివృద్ధికి ఎందుకు మళ్లించాలి
- మన రాష్ట్రమే కరెంటు లేక అల్లాడుతున్న వేళ ఈ తొందరపాటు నిర్ణయం
- రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి కనీసం 7..8 గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



సింగరేణి ఆధ్వర్యంలోని జైపూర్ విద్యుత్ విషయంలో రాజస్థాన్‌తో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఒకవైపు కరెంటు లేక రైతుల పంటలు కళ్లెదుటే ఎండిపోతుంటే, మరోవైపు మన రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం చేసేందుకు సిద్ధపడటం ప్రజా వ్యతిరేక చర్య కాక మరేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# షారుఖ్ ఖాన్ అని పేరు పెడితే అయిపోతానా?..

హైదరాబాద్ తెలంగాణ వాణి)



టీఆర్ఎస్ నుంచి పార్టీ పేరు బీఆర్ఎస్ గా మార్చడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను షారుఖ్ ఖాన్ అని పేరు పెట్టుకున్నంత మాత్రాన షారుఖ్ ఖాన్ అయిపోతానా?.. కేవలం పేరు మారినంత మాత్రాన పార్టీ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఏమాత్రం మారవని స్పష్టం చేశారు. ఇవాళ ఇండియా టుడే కాంక్లేవ్ లో మాట్లాడిన కేటీఆర్.. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయికి వెళ్లి విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు నేల వేదికగా పుట్టిన రాజకీయ పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు వెళ్లకూడదని ప్రశ్నించారు. తెలంగాణలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించి నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే ౦=ానును దీ=ాగా మార్చామని చెప్పారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్రలు చేస్తుంటే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా ప్రజలు ఆరాధించే రాముడు, శివుడి మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ రెండు జాతీయ పార్టీల అసలు విధానం ఇదేనని దుయ్యబట్టారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీల అమలుపై చర్చించకుండా, ఇరు పార్టీలు ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర విసుగు చెందారని, రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అయ్యేది తాను కాదని, ప్రజలు కోరుకుంటున్నది కేసీఆర్‌నేనని తేల్చిచెప్పారు.

# ఈసీ అక్రమాలపై ఐక్యంగా పోరాడతాం: ఇండియా కూటమి




- అక్టోబర్ 2నుంచి 8వరకు వారం పాటు ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి’
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన
- అక్టోబర్ రెండో వారంలో రాష్ట్రపతిని కలిసేందుకు అపాయింట్‌మెంట్
- ‘ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలపై మేమంతా (ఇండియా కూటమి నేతలు) ఐక్యంగా పోరాడతాం.
- అధికారం కోసం మోదీ, అమిత్ షా ఈసీని ఓ రబ్బర్ స్టాంపులా వినియోగిస్తున్నారు.
- ఓటర్ జాబితాలో అవకతవకలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించినా ఈసీ పట్టించుకోలేదు.
- ఈవీఎంల పనితీరుపై ఎంతో కాలంగా సమాధానం కోరుతున్నా స్పందించ లేదు.
- ఇకపై ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లు తీసుకురావాలి.
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే ఎన్నికల సమయంలో పరిగణలోకి తీసుకోవాలి’

# సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ల పేరిట భారీ దోపిడి

- బాన్సువాడ ప్రయివేట్ కోచింగ్ సెంటర్ల నిర్వహణపై ఆరోపణలు
- అర్హతలు, వసతులు, భద్రతా ప్రమాణాలపై అధికారుల తనిఖీలు ఎప్పుడు?

**బాన్సువాడ సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్ టి ఎన్ రమేష్)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో విద్యా వ్యాపారుల మాయాజాలం. సామాన్యులు తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని కలలుకని, పిల్లల భవిష్యత్తు కొరకై అప్పులు చేసి, మంగళ సూత్రాలు సైతం తాకట్టు పెట్టి, వేలాది రూపాయలు, అప్పనంగా అక్రమార్కులకు ధారపోసి మోసపోతున్నారు. ఆకర్షణ నీయమైన ప్రచారాలు చేస్తూ, గ్రామీణ ప్రాంతాలు మొదలు పట్టణ ప్రాంతాల వరకు, లేని ర్యాంకులు సాధించినట్లు మోసపూరిత ప్రకటనలతో, సామాన్య మధ్యతరగతి పేద కుటుంబాల తల్లిదండ్రులను ఆకర్షించి, వేలాది రూపాయలు దండుకుంటున్నారు కొందరు ప్రైవేటు కోచింగ్ సెంటర్లు మరియు పాఠశాలల యాజమాన్యాలు. గత కొంతకాలంగా బాన్సువాడ పట్టణంలో కొనసాగుతున్న ఇలాంటి దోపిడీ విద్యా వ్యాపారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలో తపోవన్ సైనిక్ అండ్ నవోదయ సెంటర్ పేరిట కోచింగ్ సెంటర్ తోపాటుగా హాస్టల్ కూడా నిర్వహించడం జరుగుతుంది. అధికారికంగా తపోవనం హాస్టల్లో 120 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు సదరు యజమాన్యం తెలంగాణ వాణి పత్రికతో తెలిపింది డే స్కాలర్లు 80 మంది వరకు ఉంటారని యజమాన్యం పేర్కొంది. డే స్కాలర్ విద్యార్థులు, సంవత్సరానికి 45 వేల రూపాయలు తల్లిదండ్రుల ద్వారా చెల్లిస్తున్నారని, హాస్టల్ విద్యార్థులు సంవత్సరానికి 85 వేల రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లిస్తున్నారని తపవాన్ యజమాని తెలంగాణ వానికి వివరణ ఇచ్చారు.

దీంతో పాటుగా, బాన్సువాడ అర్బన్ లో మరియు బాన్స్వాడ రూరల్ (బుడిమి చౌరస్తాలో) ద్రోణ సైనిక్ అండ్ నవోదయ స్కూల్ రెండు చోట్ల విద్య నిర్వహణ జరుపుతున్నారు. సదరు ద్రోణ యజమానిని, తెలంగాణ వాణి వివరణ కోరగా, డే స్కాలర్ సంవత్సరానికి 45 వేల నుండి 50 వేలు చెల్లిస్తున్నట్లు, హాస్టల్ విద్యార్థులు 75 వేల నుంచి 85 వేల రూపాయలు చెల్లిస్తున్నట్లు ద్రోణ యజమాని వివరణ ఇవ్వడం జరిగినది. ఈ విద్యార్థులంతా 15 సంవత్సరాల లోపు వారే అయి ఉండడం గమనర్వం. తపోవన్ కోచింగ్ సెంటర్ విషయానికి వస్తే, సంవత్సరానికి డేస్ కాలర్ నుంచి రూ- 45000, హాస్టల్ విద్యార్థుల




నుండి సంవత్సరానికి 85000 వసూలు చేస్తున్నప్పటికీ, విద్యార్థులను మండుటెండలో, రేకుల షెడ్ల కింద కూర్చోబెట్టి, నేలపై కూర్చోబెట్టి, బోధనలు చేయిస్తుండడం, అది చూసి విద్యార్థుల తల్లిదండ్రుల కంట కన్నీరు ఆగడం లేదని చెప్పవచ్చును. స్వచ్ఛమైన నీరు, నాణ్యమైన భోజనం, కంటి నిండా నిద్ర, ఆడుకోవడానికి ఆటలు, ఆట వస్తువులు అన్నీ విద్యార్థులకు కరువైనవి. సైనిక్ అండ్ నవోదయ బోధన చేసేవారికి కనీస అర్హత కూడా లేదని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ద్రోణ సైనిక్ అండ్ నవోదయ మరియు తపోవన్ సైనిక్ అండ్ నవోదయ ఈ సంస్థల్లో సబ్జెక్టు వారీగా బోధించే అర్హత గల బోధకులు లేరనే విమర్శలు పట్టణంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి.

**చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

బాన్సువాడ పట్టణం మరియు రూరల్ ప్రాంతంలో నిర్వహించబడుతున్న ద్రోణ ప్రైవేటు వ్యవస్థ మరియు బాన్సువాడ పట్టణంలో నిర్వహించబడుతున్న తపోవన్ ప్రైవేట్ వ్యవస్థ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నప్పటికీ, విద్యాశాఖ ఏం చేస్తుందని బాన్సువాడ స్థానిక ఎంఈఓ గారిని తెలంగాణ వాణి వివరణ కోరగా, గతంలో సదరు వ్యవస్థలపై డివో కార్యాలయం ద్వారా నోటీసులు అందించామని, కానీ ఎలాంటి జవాబు ...

రెండో పేజీ తరువాయి

# జై శ్రీరామ్ అంటే రేవంత్ రెడ్డి భయపడుతున్నారు: బండి సంజయ్

హైదరాబాద్ తెలంగాణ వాణి)



జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అందుకే హిందూ సమాజాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇవాళ కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. హరహరమహదేవ అని మోడీ చేసిన ననాదం రేవంత్ రెడ్డికి వినపడలేదా? మోడీ పోటీ చేసిన వారణాసి శివుడిది కాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలే విమర్శించే పరిస్థితి ఉందన్నారు. శివుడు, రాముడి పేరుతో ప్రజలను విడదీస్తే హిందూ సమాజం తిరగబడుతుందన్నారు. ఏబీవీపీ బీజేపీకి అనుబంధ సంస్థ కాదనే విషయాన్ని సీఎం గుర్తించాలన్నారు. సిద్ధాంత పరంగా బీజేపీ, ఏబీవీపీ ఒకటే కావొచ్చు, కానీ ఏబీవీపీలో ఉన్న ప్రతిఒక్కరు బీజేపీలోకి రావాలనే నిబంధన లేదన్నారు.

**సంఘపరివార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు:**

సంఘ్ నీడ లేని చదువులు అందించేలా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యారంగ సంస్కరణలపై నెల రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని నిన్న సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీ నిర్ణయించడంపై బండి సంజయ్ స్పందించారు. సంఘపరివార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదని బండి సంజయ్ అన్నారు. ఈ దేశంలో క్రమశిక్షణ కలిగిన సంస్థ ఏదైనా ఉందంటే అది =ూా అని ఇందిరా గాంధీ కూడా చెప్పేవారన్నారు. సంఘపరివార్ లేని భారతదేశాన్ని ఊహించుకునే పరిస్థితిలో ప్రపంచం లేదని చెప్పారు. కాంగ్రెస్ లో ఇప్పుడు ఉన్న నాయకులంతా కొత్తగా వచ్చిన వారేనని చరిత్రను తెలుసుకోవాలన్నారు. వ

## జటావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొర్ర లక్ష్మణ్ తండాలో పోషణ మాసం కార్యక్రమం



దేవరకొండ సెప్టెంబర్ 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి)

పోషణ మాసంలో భాగంగా బుధవారం నాడు దేవరకొండ మండలశీ జటావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొర్ర లక్ష్మతండా,అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి. చిట్టెమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని గ్రామాలలో లభించే ఆకుకూరలు కూరగాయలు కరేపాకు, మునగాకు, తీసుకోవడం వల్ల ఆరోగ్యశీగా ఉంటారని శిశు పోషణ ,తల్లిపాల ప్రాముఖ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం, మొదలగు అంశాల గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లల నమోదు సంఖ్య పెంచుకోవాలని ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించాలని టీచర్స్ కు తెలిపారు. గృహ సందర్శన ద్వారా తల్లులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గ్రామ పెద్దలు, తల్లులు,అంగన్వాడీ టీచర్స్ కొర్ర చిట్టి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 1.5 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు







శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి విలేకరి)

చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, పాలిథిన్ కవర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 29న అందిన విశ్వసనీయ సమాచారంతో చందానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిఘా ఏర్పాటు చేశారు. పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను వైజాగ్‌కు చెందిన మెరిపాటి మనోజ్‌కుమార్ (22), విజయనగరం జిల్లాకు చెందిన ఎం. ఆశాజ్యోతి (23)గా గుర్తించారు. విచారణలో ఒడిశాలోని కుందులి ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించి విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సెక్షన్ 8(సి) రెడ్‌విత్ 20(బి) కింద కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి నమూనాలను ఎఫ్‌ఎస్‌ఎల్ పరీక్షకు పంపినట్లు పోలీసులు వెల్లడించారు.

## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

- యువత ఉద్యోగ భద్రత కోసం జనసేన పోరాటం
- గడల శ్రీనివాసరావును ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం
- జనసేన కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు సాధిక్ పాషా

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని జనసేన కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు సాధిక్ పాషా పిలుపునిచ్చారు. ప్రస్తుతం వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి కొత్తగా ఓటర్ల జాబితా రూపొందిస్తున్నందున అర్హులు ఫారం--18 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు యువత సమస్యలపై ఆశించిన స్థాయిలో పనిచేయలేదని సాధిక్ విమర్శించారు. ప్రజా సమస్యలతో పాటు యువత ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న గడల శ్రీనివాసరావుకు మద్దతుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేతన్నలకు 365 రోజులు చేతినిండా పని కల్పిస్తున్నాం: మంత్రి తుమ్మల

సిరిసిల్ల బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం ప్రపంచ ఖ్యాతి గాంచిందని అన్నారు. రైతన్న ప్రజలకు అన్నం పెడితే.. నేతన్న ప్రజల గౌరవాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు. గత పాలకులు సిరిసిల్ల నేతన్నలకు చెల్లించాల్సిన సుమారు రూ.500 కోట్ల బకాయిలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెల్లించారని మంత్రి తెలిపారు. నేతన్నలకు హామీ ఇవ్వకపోయినా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించి, మొత్తం రూ.50 కోట్ల మేరకు రుణమాఫీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ వేములవాడలో రూ.50 కోట్లతో నూలు డిపో ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. గతంలో పని లేక నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం తమ ప్రభుత్వ హయాంలో ఏడాది పొడవునా చేతినిండా పని ఉండేలా ప్రభుత్వమే ఆర్డర్లు కల్పిస్తోందని అన్నారు. ప్రస్తుతం మహిళలు పెళ్లిళ్లకు సైతం ధరించుకుని వెళ్లే విధంగా నాణ్యమైన చీరలను అందిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వెయ్యి రోజుల్లో రైతుల సంక్షేమం కోసం రూ.లక్ష కోట్లను ఖర్చు చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి పేర్కొన్నారు.

# సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ల పేరిట భారీ దోపిడీ

రాకపోవడంతో స్తబ్దతగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎం చేస్తున్నారు**

కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిని బాన్సువాడలో జరుగుతున్న పాఠశాలల కోచింగ్ సెంటర్ల విషయమై, వివరణ కోరేందుకు పలుమార్లు, రెండు రోజులపాటు తెలంగాణ వాణి చరవాణిలో సంప్రదించగా జిల్లా విద్యాశాఖ అధికారి నుండి ఎలాంటి జవాబు రాలేదు.

**అసలు ఆయన అందుబాటులోకే రాలేరు.**

చివరకు తెలంగాణ వాణి విద్యా దోపిడి విషయాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళేందుకు పలుమార్లు ప్రయత్నం చేయగా ఎలాంటి స్పందన లేకుండా పోయింది.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ లో నిర్వహించబడుతున్న ఈ రెండు కోచింగ్ సెంటర్లు మరియు పాఠశాలలపై విద్యాశాఖ జిల్లా అధికారి మౌనం వెనక అర్థం పరమార్థం ఏమిటోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు. విద్యా వ్యాపారం అంటేనే విద్యాశాఖ అధికారులకు కాసుల పంట అంటూ బాన్సువాడ పట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇప్పటికైనా సరైన బోధన సిబ్బంది లేకుండా కొనసాగుతున్న సదరు కోచింగ్ సెంటర్ మరియు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారా? లేక కాసుల పంటను కోసుకుంటారా? అంటూ బాన్సువాడ నగరవాసులు చమత్కార్ అనే ధోరణిలో మాట్లాడుతున్నారు. కానీ తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అప్పులు చేసి, పుస్తెలు అమ్మి, వేలాది రూపాయల ఫీజులు అక్రమార్కుల చేతిలో పోసి, కనీస అర్హతలేని అధ్యాపకరులచే, బోధనలు జరిపించడం, క్లాస్ గదుల్లో నేలమీద కూర్చోబెట్టి బోధనలు చేయడం, నాణ్యతలేని ఆహారం, నాణ్యతలేని మంచినీరు, వీటన్నిటిని చూసి తల్లడిల్లి పోతున్నారు పేద మధ్య తరగతి తల్లిదండ్రులు.

**ప్రచారం కొండంత చదువులు గోరంత**

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన విద్యారంగం, నేడు విద్యా వ్యాపారానికే ప్రాధాన్యం ఇస్తున్నదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు రంగం విద్యాశాఖ ప్రమాణాలను తుంగలో తొక్కడం, సమాజంలోని విద్యావంతులను తీవ్ర విస్మయానికి



గురిచేస్తుంది. ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్న చోట విద్యార్థులకు క్రీడల కొరకై విశాలమైన ప్రాంగణంతో పాటుగా, ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ, లైబ్రరీ, అన్ని రకాల క్రీడా పరికరాలను కలిగి ఉండాలి. కానీ జిల్లా విద్యాశాఖకు ఇవేమీ పట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ధనమేరా అన్నిటికి మూలం అన్నట్లు ఉన్నది కామారెడ్డి జిల్లా విద్యాశాఖ తీరు**

నిబంధనల ప్రకారం తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ మరియు కేంద్ర ప్రభుత్వ నూతన గైడ్లైన్స్ ప్రకారం 16 సంవత్సరాలు (లేదా పదవ తరగతి పూర్తికాని వారిని) ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో చేర్చుకోవడం చట్టవిరుద్ధమని, సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలు రాసే పిల్లలు సాధారణంగా నాలుగు, ఐదు లేదా ఆరవ తరగతి వరకూ (9 నుండి 12 సంవత్సరాల లోపు) వయసు కలిగి చదువుతుంటారు. కాబట్టి చిన్నపిల్లలకు కమర్షియల్ పద్ధతిలో పూర్తిస్థాయి ప్రైవేట్ కోచింగ్ ఇవ్వడం ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుంది.

**హాస్టల్స్ నిర్వహణ నిబంధనలు**

హాస్టళ్లను నడపడానికి కేవలం వ్యాపార లైసెన్సు ఉంటే సరిపోదు.



ఎన్ సి పి ఆర్ సి అనుమతి: నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్ సి పి సి ఆర్) మరియు స్థానిక మున్సిపల్ లేదా గ్రామీణ అధికారుల నుండి ప్రత్యక్ష అనుమతులు ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక) సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి.

**తనిఖీ చేయాల్సిన అంశం**

విద్యాశాఖ ప్రాథమికంగా నిర్ధారించుకొని సదరు ప్రైవేటు సంస్థకు గుర్తింపు పత్రం జారీ చేసినదా?

ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్(ఎన్ ఓ సి) అగ్నిమాపక ప్రమాదాల నివారణకు సంబంధించిన లైసెన్స్ ఫైర్స్ సేఫ్టీ సిబ్బంది పూర్తి పరిశీలనతో సర్టిఫికెట్ను మంజూరు చేసినదా.

ఏదైనా ప్రమాదం ఏర్పడినప్పుడు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు హాస్టల్లో పాఠశాలలో ఉన్నావా లేదా పూర్తిస్థాయిలో విద్యాశాఖ నిర్ధారించుకోవాల్సి ఉంది.

స్థానిక సంస్థల అనుమతి(ఎన్ ఎం ఎల్) లేదా గ్రామపంచాయతీ ట్రేడ్ లైసెన్స్ గ్రామ పెద్దలు నిర్ధారించి సర్టిఫికెట్ అందజేశారని విషయాన్ని ధ్రువపరచవలసి ఉంటుంది.

**ప్రభుత్వం జారీ చేసిన కరెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉండాలి.**

భద్రతా మరియు పరిశీలనలు

సీసీ కెమెరాలు సురక్షిత తాగునీరు పరిసరాల పరిశుభ్రత అర్హులైన బోధన సిబ్బంది ఇవన్నీ ప్రమాణాలను ప్రైవేటు సంస్థలు పాటించవలసి ఉంది. కానీ విద్యాశాఖ మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి మమ అనిపిస్తూ, జేబులు నింపుకొని వెళ్తున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

**కొసమెరుపు :**

ద్రోణ సైనిక్ అండ్ నవోదయ యజమాని తమ వద్ద చదివే ఐదవ తరగతి పిల్లలకు ఐఐటి కోచింగ్ ఇస్తున్నట్లు చెప్పడం జరిగింది.

ఇట్టి విషయాన్ని స్థానిక ఎంఈఓ తో వివరణ కోరగా దాన్ని ఆయన పూర్తిగా వ్యతిరేకిస్తూ 5వ తరగతి విద్యార్థికి ఐఐటీకి సంబంధం లేదు ఇది తప్పుడు సమాచారం అని తెలపడం కొసమెరుపు

# బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరగాలి

- 'ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్'లో డిప్యూటీ సీఎం భట్టి
- ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిపై ప్రజల్లో అనుమానాలు
- ఎస్ఐఆర్‌పై ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలి??

బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రజల డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిపై ప్రజల్లో అనుమానాలున్నాయని చెప్పారు. బుధవారం కేరళలోని కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్'లో ఆయన మాట్లాడారు. పార్టీలు గెలవొచ్చు.. ఓడిపోవచ్చు.. కానీ వ్యవస్థపై నమ్మకం ముఖ్యమని భట్టి అన్నారు. ??ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలని చెప్పారు.

ఎస్ఐఆర్‌పై ప్రజలకున్న అనుమానాలను ఈసీ నివృత్తి చేయాలని కోరారు. ఓట్ల తొలగింపుపై పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ??వేలాది ఓట్ల తొలగింపు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఈసీ బాధ్యత అని





అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలు దేశానికి అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

**ఉచితాలుగా చూడొద్దు..**

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల ను ఉచితాలుగా చూడొద్దని భట్టి?? అన్నారు. సం క్షేమ పథకాలు మానవ వనరులపై పెట్టుబడులని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగంగా అమలు చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని, ??మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అమలులో ఉందని చెప్పారు. 200 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో 53 లక్షల కుటుంబాలకు లబ్ధి?? చే కూరుతోందని తెలిపారు. పేదలకు ఇళ్లు, విద్య, ఆరోగ్యం అందించడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం? చేస్తుందని పేర్కొన్నారు.

**వైఎస్సార్ మార్గనిర్దేశం బలపరిచింది..**

పెట్టుబడులకు హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు ఉన్నాయని డిప్యూటీ సీఎం అన్నారు. ??ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఫైనాన్షియల్ సిటీ, హైటెక్ సిటీ తెలంగాణకు బలం??? అని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డితో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, వైఎస్సార్ మార్గనిర్దేశం కాంగ్రెస్ సిద్ధాంతాలపై తనకు ఉన్న నమ్మకాన్ని బలపరిచిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డితో 100 శాతం సఖ్యతతో కలిసి పనిచేస్తున్నామని అన్నారు.

# మానవ నమ్మకాలతోనే సైబర్ దాడి!

సైబర్ నేరాలు ఇక కేవలం సాంకేతిక పరిజ్ఞానాల మధ్య పోరాటం కాదని, అవి మానవ నమ్మకం, ఆలోచనా సరళి, మన ప్రవర్తనను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడిగా మారాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, తెలంగాణ పోలీసు శాఖల భాగస్వామ్యంతో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి మానవ నమ్మకాలు ఎలా ప్రభావితం చేస్తాయనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి, టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తెలంగాణలో నమోదవుతున్న సైబర్ నేరాల ఆర్థిక నష్టాల్లో దాదాపు 60 శాతం నష్టాలు స్టాక్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వల్లే జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు. బాధితుల ప్రవర్తనను అధ్యయనం చేస్తూ వారిలో నమ్మకం కలిగించి డబ్బులు బదిలీ చేసేలా వియత్నాం, మయన్మార్, కాంబోడియా వంటి విదేశాల నుంచి ఈ సైబర్ ముఠాలు కాల్ సెంటర్ల ద్వారా నెట్‌వర్క్ నడుపుతున్నాయని స్పష్టం చేశారు. అయితే, అప్రమత్తతే అతిపెద్ద రక్షణ అని, గత రెండేళ్లలో తెలంగాణ పోలీసు శాఖ రూ.455 కోట్ల బాధితుల సొమ్మును రికవరీ చేయగలిగిందని తెలిపారు. 'ఏమీ తెలియదనే అమాయకత్వం మిమ్మల్ని కాపాడదు. ఆలోచించి, అన్ని అంశాలు సరిచూసుకున్నాకే ముందడుగు వేయాలి' అని సూచించారు.సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, సైబర్ లా నిపుణులు పవన్ దుగ్గల్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధపై అతిగా ఆధారపడటం మానవ మేధస్సును క్షీణింపజేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## నారాయణ ఈ-కిడ్స్‌లో ఉత్సాహంగా స్టూడెంట్ లెర్నింగ్ సమావేశం



**నిజామాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ సుభాష్‌నగర్ బ్రాంచ్‌లో ఈ-కిడ్స్ స్టూడెంట్ లెర్నింగ్ సమావేశాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. చిన్నారులు తరగతిలో నేర్చుకున్న అంశాలను వివిధ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యవంశీ శివాజీ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీర్యాలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**చీర్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
కీసర డివిజన్ పరిధిలోని చీర్యాల రవీంద్రనాథ్ ఠాగూర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కీసర డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని నాయకులు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో కాలనీవాసుల రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాధవ్‌నగర్ ఆర్‌ఓబీ పూర్తయ్యే వరకు పోరాటం

### ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మాధవ్‌నగర్ ఆర్‌ఓబీ పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఆర్‌ఓబీకి అవసరమైన అదనపు నిధులకు రెండేళ్లుగా పరిపాలనా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అనుమతులు లేకపోవడంతో రెండో వైపు పనులు కొనసాగించే పరిస్థితి లేదన్నారు. అర్సపల్లి ఆర్‌ఓబీకి కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూర్చిందని, మంగళవారం విడుదలైన రూ. 14.77 కోట్లలో రూ. 13.65 కోట్లు కేంద్ర నిధులేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు విడుదల చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన 48--72 గంటల్లో నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. మాధవ్‌నగర్ ఆర్‌ఓబీకి అవసరమైన పరిపాలనా అనుమతులను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనుమతులు రాకపోతే త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
బాన్సువాడ మండలంలో ఏళ్లుగా పాత్రికేయులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తమ సమస్యలను వివరించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వీరప్ప, చిదుర శివకుమార్, పాండురంగ శర్మ, శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు కట్టుబడి జర్నలిస్టులు పనిచేయాలి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
జర్నలిస్టులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేస్తూ పత్రికా విలువలను కాపాడాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. వార్తలు ప్రచురించే ముందు సమాచారాన్ని పూర్తిగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకుని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

## హన్మంతపల్లిలో పోషణపై అవగాహన

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
పోషణ మాసంలో భాగంగా హన్మంతపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్. పద్మ మాట్లాడుతూ గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. 3--6 ఏళ్ల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి ప్రీస్కూల్ విద్య, పోషకాహార సేవలను వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేదం మల్లేష్, ప్రధానోపాధ్యాయురాలు కె. అనురాధ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# నిజామాబాద్ ఆర్‌ఓబీలకు రూ.14.77 కోట్ల నిధులు

**అర్సపల్లి, మాధవ్‌నగర్, బైపాస్ వద్ద నిర్మాణాలకు నిధుల విడుదల**

**నిజామాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్‌ఓబీ) నిర్మాణంతో పాటు అనుసంధాన రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 14.77 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేసిన కృషితో నిధులు మంజూరైనట్లు పేర్కొంది. అర్సపల్లి ఆర్‌ఓబీకి రూ. 8.48 కోట్లు, మన్మాడ్--సికింద్రాబాద్ రైల్వే లైన్ వద్ద బైపాస్ రోడ్డుపై ఆర్‌ఓబీకి రూ. 4.04 కోట్లు, హైదరాబాద్--నిజామాబాద్ ప్రధాన రహదారిపై మాధవ్‌నగర్ వద్ద ఆర్‌ఓబీకి రూ. 2.24 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపింది. ఆర్‌ఓబీల నిర్మాణం పూర్తయితే రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలు, వాహనదారులకు రాకపోకలు సులభతరం కానున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకునే రాజకీయాలకు దూరంగా ఉండాలని ప్రతిపక్షాలకు సూచించారు. తెలంగాణకు రావాల్సిన కేంద్ర నిధుల కోసం బీజేపీ ప్రజాప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.



జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



## సోయాబీన్ పంట నష్టాన్ని పరిశీలించిన శ్రీకాంత్‌రెడ్డి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో సోయాబీన్ పంటను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. మాళవిక రకం విత్తనాలతో సాగు చేసిన పంటలో మొలకలు సరిగా రాకపోవడంతో పాటు కొన్ని మొక్కలు ఎండిపోవడాన్ని ఆయన పరిశీలించారు. సుమారు 400 ఎకరాల్లో 56 మంది రైతులు సాగు చేసిన ఈ పంటలో 70--80 శాతం వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. రైతుల సమస్యను జిల్లా ఇన్‌చార్జి మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం రుయ్యాడి గోదాములను పరిశీలించి మౌలిక వసతులు, రోడ్డు, ప్రహరీ, సీసీ కెమెరాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. అక్టోబర్ 12 నుంచే పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు, సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణలో భాగంగా అక్టోబర్ 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున డీఎస్పీ లేదా అంతకంటే పైస్థాయి పోలీసు అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, జన సమీకరణ కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, పేలుడు పదార్థాలు కలిగి ఉండరాదని సూచించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అధిక శబ్దం చేసే డీజేలు, స్పీకర్లు, మైకులు, ప్రచార రథాలు తదితరాలను అనుమతులు లేకుండా వినియోగించరాదని స్పష్టం చేశారు. ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తు చేసి అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



## ఆహార భద్రత చట్టం అమలుపై కఠిన పర్యవేక్షణ



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జాతీయ ఆహార భద్రత చట్టం--2013ను పకడ్బందీగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో ఫిర్యాదుల వివరాలు, టోల్‌ఫ్రీ నంబర్లతో కూడిన నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ 2,566 రేషన్ దుకాణాల ద్వారా 2,27,477 రేషన్ కార్డులకు చెందిన 7,44,404 యూనిట్లకు నెలకు సుమారు 4,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 20 రేషన్ డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, డీఆర్‌డీఓ రాథోడ్ రవీందర్, డీఎస్ఓ నందిని, డీఎం సుధారాణి, డీఈఓ మాధవి, డీఎంహెచ్ఓ సాధన, సంక్షేమ శాఖల అధికారులు సోనియా, సునీత, సీడీపీవోలు, ఎంఈఓలు, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హామీలను గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ



**నర్సంపేట, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
ఎన్నికల హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నర్సంపేట మండల కార్యాలయంలో తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, మహిళలకు రూ. 2,500 హామీ అమలు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఉచిత వైద్యం, మందులు అందించాలని, పేదలకు ఇళ్ల పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కర్నె సాంబయ్య, ఉప్పుల పద్మ, గణిపాక బిందు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

### కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి)**
హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి వార్షికంగా తనిఖీ చేశారు. సీఐతో కలిసి స్టేషన్‌లోని రికార్డులు, రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. పాత కేసులు, పిటిషన్లు, వారెంట్లు, అన్‌డిటెక్టెడ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి సత్వర పరిష్కారం చూపాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిఘా పెంచడంతో పాటు పెట్రోలింగ్, బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నరేష్, హనుమాన్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీరాముడు, పరమశివుడిపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం చౌటుప్పల్ వలిగొండ క్రాస్ రోడ్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సీఎం వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని నాయకులు ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూడల భిక్షం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన, ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షుడు కైరంకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.10.50 లక్షలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో రూ. 10.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. నిధులతో చేపట్టిన మరమ్మతులు, మౌలిక వసతుల పనులను బుధవారం ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి కళాశాలలోని సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ఘనంగా పోషణ మాసం



**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
రాంనగర్ సెక్టార్‌లో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, చిన్నారుల పోషణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సీడీపీవో విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగారం కాంగ్రెస్ ఎస్సీ సెల్‌కు కొత్త సారథి



**నాగారం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి)**
నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పంగా శ్రీహరి నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కావలి చంద్రయ్య ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీహరిని అభినందించారు. నూతన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ఎస్సీ సెల్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తానని శ్రీహరి తెలిపారు. ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలు ప్రారంభం




**మంచిర్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలను మేయర్ దర్శి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని మేయర్ పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, క్రీడా ఉపాధ్యాయులు, నిర్వాహకులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కాకతీయ విద్యార్థుల సత్తా



**నిజామాబాద్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
నల్గొండలో ఈ నెల 27న నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర షోటోకన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. 10 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించడంతో పాటు వారియర్స్ కప్‌ను కైవసం చేసుకున్నారు. అండర్-14, 13, 12 విభాగాల్లో కటా, కుమిటే పోటీల్లో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు కరాటే మాస్టర్ బ్రహ్మిణి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను కాకతీయ ఒలింపియాడ్ మంజీరా క్యాంపస్ యాజమాన్యం అభినందించింది.



## చౌటుప్పల్‌లో చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్‌లోని పద్మ వంశీ ఫంక్షన్‌హాల్‌లో చేనేత పారిశ్రామిక సహకార--వస్త్ర ఉత్పత్తి విక్రయ సంఘం 51వ వార్షిక, 65వ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు బడుగు మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేనేజర్ రాపోలు శ్రీరాములు ఆదాయ, వ్యయ వివరాలను సమర్పించగా సభ్యులు ఆమోదించారు. చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించి సంఘానికి పూర్వవైభవం తీసుకురావడంతో పాటు ఎన్నికల హామీలను అమలు చేస్తామని బడుగు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, సంఘ నిర్వాహకులు, చేనేత నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.ఖ

## హెచ్‌సీయూలో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం



**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ భాగస్వామ్యంతో కూడిన ఏఐఎస్ఏ--ఏఎస్ఏ--డీఎస్‌యూ--ఎస్ఎఫ్ఐ--టీఎస్ఎఫ్ కూటమి విజయం సాధించింది. ఎస్ఎఫ్ఐకి చెందిన దిల్షాదా రైహాన్ 2,178 ఓట్లతో 451 ఓట్ల మెజారిటీతో అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చౌటుప్పల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు, హక్కులు, స్కాలర్‌షిప్‌లు, సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అరవింద్, వరుణ్ శ్రీ, సాయి, వంశీ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, సన్మానం





**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఎంజేజేవై, పీఎంఎస్‌బీవై బీమా పథకాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, స్వచ్ఛ ఆటో సారథులు, వ్యర్థాల సేకరణ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు పీపీఈ కిట్లు అందజేసి శాలువాలతో సన్మానించారు. పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని, విధి నిర్వహణలో భద్రతా పరికరాలు వినియోగిస్తూ ఆరోగ్య పరీక్షలు, బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, డాక్టర్లు జయంత్ కుమార్, సౌజన్య, సీహెచ్‌ఓ కృష్ణకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పీఓ వార్షిక సర్వసభ్య సమావేశం

### సేంద్రియ పద్ధతుల్లో పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి



**హవేలీఘన్‌పూర్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హవేలీఘన్‌పూర్ మండలం తొగిట గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (ఎఫ్‌పీఓ) వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం అధ్యక్షుడు నాయికోటి శ్యామ్‌సుందర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, జిల్లా సహకార అధికారి పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని సూచించారు. ఎఫ్‌పీఓకు వ్యవసాయ శాఖ నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తొగిటలో 2021లో పది మంది సభ్యులతో ప్రారంభమైన ఎఫ్‌పీఓ ప్రస్తుతం 315 మంది సభ్యులతో కొనసాగడం అభినందనీయమన్నారు. వరి పంటతో పాటు ఇతర పంటలను సాగు చేసి రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం, పశుపోషణతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని వక్తలు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి, సర్పంచ్ సౌమ్య శశికాంత్, ఉపసర్పంచ్ కవిత రామ్‌కుమార్, ఎఫ్‌పీఓ ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే తత్వానికి ప్రత్యామ్నాయం లేదు

**పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత కోచింగ్ ఒక వరం**

**హన్మకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్):**
పోలీస్ ఉద్యోగాలు సాధించాలనుకునే అభ్యర్థులు ప్రణాళి కాబద్ధంగా, క్రమశిక్షణతో కష్టపడి చదివితే విజయం సాధించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్‌లో భాగంగా స్క్రీనింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన 560 మంది అభ్యర్థులకు శిక్షణ తరగతుల నిర్వహణపై బుధవారం భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఉచిత కోచింగ్ ద్వారా పలువురు అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ప్రస్తుత కోచింగ్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా తరగతులకు హాజరై లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని హెచ్చరించారు. కష్టపడే తత్వానికి ప్రత్యామ్నాయం లేదని,



పట్టుదలతో సాధన చేస్తే ఉద్యోగం సాధించడం సాధ్యమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ, అడిషనల్ డీసీపీ, హనుమకొండ ఏసీపీ, కేయూసీ ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాజీపేట దర్గా సొసైటీ

**అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తాం: చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి**

**హనుమకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి టౌన్):**
రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధే లక్ష్యంగా కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆర్థిక బలోపేతం, ఎల్‌టీ రుణాల వసూళ్లు, వ్యాపార అభివృద్ధి, యూరియా కొనుగోలు కేంద్రం ఏర్పాటు, నూతన వ్యాపారాలు, రైతులకు గోదాముల నిర్మాణం తదితర అంశాలపై డైరెక్టర్లు, సీఈఓ, సభ్యులతో చర్చించారు. రైతులకు ఉపయోగకరంగా గోదాములు ఏర్పాటు చేయాలని పలువురు



డైరెక్టర్లు సూచించగా, ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ, ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ పరిరక్షణకు ఏబీవీపీ 48 గంటల నిరసన దీక్ష

### ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, అధ్యాపక పోస్టులు, వసతులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్



**హనుమకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో బుధవారం 'సేవ్ కాకతీయ యూనివర్సిటీ' పేరుతో 48 గంటల నిరసన దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలో విద్యార్థులపై ఫీజుల భారం ఎందుకు కొనసాగుతోందో యూనివర్సిటీ యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చడంతో పాటు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కోర్ ఇంజినీరింగ్, పీజీ కోర్సులను పరిరక్షించాలని అన్నారు. యూనివర్సిటీ భూములను పరిరక్షించడంతో పాటు హాస్టళ్లలో



మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం, తాగునీరు, పారిశుధ్యం, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ యాజమాన్యం 48 గంటల్లో విద్యార్థుల డిమాండ్లపై స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దీపిక, స్టేట్ యూనివర్సిటీస్ ప్రముఖ్ అంబాల.కిరణ్,యూనివర్సిటీ ఇంచార్జ్ నిమ్మల రాజేష్, సాయి కుమార్, వీక్షిత, అఖిల్, వినోద్, రమేష్, పవన్ కళ్యాణ్, సారిక తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌరులకు పారదర్శక సేవలే లక్ష్యం

**సెవోత్తమ్ శిక్షణలో అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్**

**మెదక్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పౌరులకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, జవాబుదారీత నంతో, సకాలంలో అందించడమే సెవోత్తమ్ కార్యక్రమం లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జూనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్ స్థాయి వరకు సిబ్బందికి సెవోత్తమ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేలా సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడమే శిక్షణ ఉద్దేశమన్నారు. సేవల ప్రమాణాలు, నిర్ణీత కాలంలో సేవల అందజేత, ప్రజల అభిప్రాయాల స్వీకరణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై



సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో యూనస్, రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ శంకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గొర్రెలు మృతి బాధిత కుటుంబానికి పద్మాదేవేందర్‌రెడ్డి భరోసా

### 10 వేల ఆర్థిక సాయం

**మెదక్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
లక్ష్మాపూర్ రైల్వే ట్రాక్ వద్ద ప్రమాదవశాత్తు 40 గొర్రెలు మృతి చెందిన ఘటనలో బాధిత కుటుంబాలను మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. తొనిగండ్లకు చెందిన కోకట్ల యాదయ్య, బీరయ్యలకు చెందిన గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె బాధిత కుటుంబాలను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మండల యువజన అధ్యక్షుడు రాగి ఉమామహేశ్వర్, తొనిగండ్ల భూమలింగం, సిద్ధారములు, లక్ష్మాపూర్ మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ సాగర్, శ్రవణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ సేవా సేతు అవగాహన సదస్సులు

- **అక్టోబర్ 1 నుంచి 3 వరకు స్పాట్ రిజిస్ట్రేషన్లు**
- **3 కిలోవాట్ల ప్లాంట్‌కు రూ.78 వేల వరకు సబ్సిడీ**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
ఇళ్లపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, టీజీఎన్‌పీడీసీఎల్, టీజీ రెడ్కో సంయుక్త ఆధ్వర్యంలో 'పీఎం సూర్యఘర్ సేవా సేతు' కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. అక్టోబర్ 1 నుంచి 3 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని విద్యుత్ డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి స్పాట్ రిజిస్ట్రేషన్లు చేపట్టనున్నట్లు ఎస్ఈ గంగాధర్, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్ తెలిపారు. పెద్దపల్లి టౌన్-1 సెక్షన్ కార్యాలయం, మంథని డివిజన్ కార్యాలయంలోనూ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 3 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌కు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని, దీంతో విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు. కరీంనగర్, హుజూరాబాద్, జగిత్యాల, మెటుపల్లి, పెద్దపల్లి, మంథని, సిరిసిల్ల, వేములవాడలో జరిగే కార్యక్రమాల్లో బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, డిస్కం, రెడ్కో అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు రాధే శ్యామ్ ఎంపిక



**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్‌లోని ట్రినిటీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్-17 మల్కంబ్ ఎంపిక పోటీల్లో తంగడపల్లికి చెందిన ఊదరి రాధే శ్యామ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు ఎంపికయ్యారు. శ్యామ్ సుందర్, లావణ్య దంపతుల కుమారుడైన రాధే శ్యామ్ ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, సమతుల్యత, ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందించడంలో మల్కంబ్ క్రీడ దోహదపడుతుందని ఎంఈఓ గురువారావు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ ఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి లింగయ్య, తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు పాల్గొని రాధే శ్యామ్‌ను అభినందించారు.

## అంగన్‌వాడీతో ఆయమ్మకు 36 ఏళ్ల అనుబంధం

**ఆయమ్మ మధురబి సేవలు అభినందనీయం: సూపర్‌వైజర్ నిర్మల**



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి)**
అనుములగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో 36 ఏళ్లపాటు ఆయమ్మగా సేవలందించిన మధురబి పదవీ విరమణ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల మాట్లాడుతూ.. మధురబి అలుపెరగకుండా 36 ఏళ్లపాటు అంగన్‌వాడీ సేవలకు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ వీడ్కోలు పలకడం బాధాకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్‌లో అండర్‌పాస్ సాధన కమిటీ ఏర్పాటు

**నకిరేకల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
కట్టంగూర్ కేంద్రంలో జాతీయ రహదారిపై వాహనాల అండర్‌పాస్ నిర్మాణం కోసం బుధవారం ప్రత్యేక సాధన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ కోమటి నరసింహ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పాదచారుల అండర్‌పాస్‌తో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి ఆరు లైన్ల విస్తరణలో భాగంగా వాహనాల అండర్‌పాస్ ఏర్పాటు చేయా లని జాతీయ రహదారి సంస్థ అధికారులకు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, కేంద్ర మంత్రులను కలిసి వినతులు సమర్పిస్తామని తెలిపారు. కమిటీ కన్వీనర్‌గా కోమటి నరసింహ, కో-కన్వీనర్లుగా బొడ్డుపల్లి అంజిబాబు, భక్తిని నాగరాజు, చెరుకు నాగరాజు, శ్రీరామ్ సంధ్య, శంకరబోయిన మహేష్, ఒరుగంటి హరిబాబు, మూడుదుడ్ల రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. అండర్‌పాస్ సాధనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు రుణాలు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, మల్లారెడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**గుండ్లపల్లి సెప్టెంబర్ 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలోని ఐక్యత అభివృద్ధి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఎవరు మరణించిన కుల మత వర్గ లింగ భేదం లేకుండా మరణించిన వారి కుటుంబానికి 3000/- రూపాయలు అందిస్తూ ఉన్నారు. ఇటీవల మరణించిన వంకేశ్వరం లాలమ్మ కుటుంబానికి 3000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి గ్రూప్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వక కలిసిన టీఎస్ ఎమ్మార్పీఎస్ కౌన్సిలర్



**దేవరకొండ సెప్టెంబర్ 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
దేవరకొండకు నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్న కరోలిన్ చింగిటయాన్ మావి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పొట్ట మురళి, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్, పొట్ట అంజి, సలికినేని ఆనంద్, జుట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

### రాజన్న హిల్స్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కొల్లూరి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**వేములవాడ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: రాజన్న హిల్స్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ వేములవాడ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్‌ను బుధవారం వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, మంటప హనుమన్ వాడకట్టు సంఘం అధ్యక్షుడు డాక్టర్ మద్ది సత్యనారాయణ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం పనిచేసే బాధ్యతను శ్రీనివాస్‌కు అప్పగించడం అభినందనీయమన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సహాయం, గుర్తింపు కార్డులు, పిల్లల విద్య తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డిజిటల్ మీడియా, మొబైల్ జర్నలిజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులకు అవసరమైన సహకారం అందిస్తూ, సంఘంలో ఐక్యతను పెంపొందిస్తామని తెలిపారు.

## సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన భారీ బహిరంగ సభకు పెద్దపల్లి డీసీసీ కోఆర్డినేటర్ ఆలకుంట రాజేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభలో పాల్గొన్నారు. ర్యాలీలో దొబ్బల తరుణ్‌కుమార్, దర్శనాల అనిల్‌కుమార్, దొబ్బల వంశీ, బానోత్ కార్తిక్, దండుగుల రఘు, దొబ్బల మహేశ్, ఆలకుంట శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



**ధర్మారం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
స్వచ్ఛతా హీ సేవా--2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం పత్తిపాక, చామనపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచులు మాందాల శ్రావణి హరీష్, వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు పూసాల మల్లేశం, తీగుళ్ల కవిత సతీష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్‌కుమార్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తం ఒడుతున్న రహదారి.. ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు

- 13 రోజుల్లో మూడు ప్రమాదాలు
- ఐదుగురు అక్కడికక్కడే మృతి
- ఫ్లైఓవర్ల సమీపంలోనే వరుస ఘటనలు
- రహదారి భద్రతపై ప్రయాణికుల్లో ఆందోళన

**శంకరపట్నం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలో నూతనంగా నిర్మితమైన జాతీయ రహదారి-563పై వరుస ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ట్రయల్ రన్ ప్రారంభమైన కొద్దిరోజుల్లోనే మూడు ప్రమాదాలు జరగగా, ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఫ్లైఓవర్ల సమీపంలో ప్రమాదాలు జరుగుతుండటం రహదారి భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ నెల 17న తాడికల్ శివారులో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం 24న కేశవపట్నం గ్రామంలోని ఫ్లైఓవర్ సమీపంలో లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి భారీ కేట్లను ఢీకొంటూ చానల్స్ వరకు వెళ్లి నిలిచిపోయింది. ఈ ఘటనలో ప్రాణనష్టం తప్పింది. తాజాగా 29న అర్ధరాత్రి కేశవపట్నం శివారులోని మరో ఫ్లైఓవర్ సమీపంలో ముందు వెళ్తున్న క్వారీ లారీని వెనుక నుంచి వచ్చిన రాజస్థాన్‌కు చెందిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మూడు ఘటనల్లోనూ కరీంనగర్



నుంచి హుజూరాబాద్ వైపు వెళ్తున్న వాహనాలే ప్రమాదానికి గురైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కేవలం 13 రోజుల వ్యవధిలో మూడు ప్రమాదాలు జరిగి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫ్లైఓవర్లపై ఏర్పాటు చేసిన లైటింగ్ పూర్తిస్థాయిలో వెలగడం లేదని, ప్రస్తుతం ఫ్లైఓవర్ పరిధికే లైటింగ్ పరిమితమైందని ప్రయాణికులు చెబుతున్నారు. ఫ్లైఓవర్లకు ముందూ, తర్వాతా కొంత దూరం వరకు తగిన వెలుతురు ఉండేలా లైటింగ్‌ను విస్తరించాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా రహదారి వెంట ఉన్న కొన్ని హోటళ్లలో మత్తు పదార్థాలు, మత్తు పానీయాల విక్రయాలపై నిఘా పెంచాలని, పరిమితికి మించిన లోడుతో ప్రయాణించే లారీలను నియంత్రించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ట్రయల్ రన్ కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను గుర్తించి, అక్కడ





అదనపు హెచ్చరిక బోర్డులు, లైటింగ్, రిఫ్లెక్టర్లు తదితర భద్రతా చర్యలు చేపట్టాలని రోడ్ సేఫ్టీ అధికారులను వారు కోరుతున్నారు.

# లక్ష్మణరేఖ దాటని కూకట్పల్లి రామాయణం

- ప్రభుత్వ పథకాల ఎంపికపై ఆరోపణలు.
- మాజీ నేత తీరుపై కాంగ్రెస్‌లోనే చర్చ?

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, (తెలంగాణ వాణి ప్రతినిధి మమత రెడ్డి)**
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన'కు ప్రాధాన్యం ఇస్తున్న వేళ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.

**600 లబ్ధిదారుల ఎంపికలో అంతా తానై నిర్ణయం తీసుకున్న వైనం**

ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను నిబంధనల ప్రకారం అధికారులు ఎంపిక చేయాల్సి ఉండగా.. రాజకీయ జోక్యం, సిఫారసులు, అక్రమ వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. అధికార వ్యవస్థకు, రాజకీయ వ్యవస్థకు మధ్య ఉండాల్సిన 'గీత ' ఎక్కడ? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**మాజీ నేత తీరుపై ఆరోపణలు**

గతంలో కీలక పదవిలో ఉన్న ఓ మాజీ నేత కారణంగా




ప్రభుత్వ పథకాల ఎంపిక ప్రక్రియపై అనుమానాలు ఏర్పడుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపిక చేయాల్సిన లిస్టు అతని చేతికి ఎలా వచ్చింది ఈ ఎంపిక ప్రక్రియలో అతనికి సహాయం చేసింది ఎవరు. ఒక ప్రైవేటు గృహంలో పథకాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రైవేటు వ్యక్తులు ఎలా నిర్వహిస్తారు.

**ప్రజా పాలనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారా?**

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రభావం, రేవంత్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అలాంటి ప్రజా విశ్వాసానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు పార్టీ వర్గాల్లో వినిపిస్తే.. అది పార్టీకి స్థానికంగా నష్టం కలిగించే అంశంగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కాంగ్రెస్‌కు తీరని నష్టమా?**

ఒక వ్యక్తి తీరుతో మొత్తం పార్టీ ప్రతిష్ట దెబ్బతినకూడదంటే ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, అర్హత, నిబంధనలే ప్రాతిపదిక కావాలని పలువురు కోరుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా వెల్లడించి ఆరోపణలకు తెరదించాల్సిన బాధ్యత అధికారులదే

కూకట్పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ వసూళ్ల ఆరోపణలు, లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉందా? మాజీ నేత పాత్ర ఏమిటి అన్న అంశాలపై సంబంధిత అధికారులు, పార్టీ నాయకత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



## గీతంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026

**పటాన్ చెరు, సెప్టెంబర్ 30, (తెలంగాణ వాణి):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాల విభాగం (టీఎంసీజీ), ప్రత్యామ్నాయ వృత్తి సేవల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను నిర్వహించింది. విదేశాలలో శరదృతువు (ఫాల్) 2027లో ఉన్నత విద్యా ప్రవేశాల కోసం చేపట్టే అడ్మిషన్ల ప్రక్రియపై సంపూర్ణ అవగాహనను కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ ఫెయిర్ లో ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, స్విట్జర్లాండ్, యూకే, యూఎస్ చెందిన పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాస్టర్స్ ప్రోగ్రామ్ వివరాలను తెలుసుకోవడానికి, ప్రవేశ ప్రక్రియను అర్థం చేసుకోవడానికి, స్కాలర్ షిప్పులు, ఆర్థిక సహాయం, దరఖాస్తు విధానాలపై అవగాహన పొందడానికి ఇది వీలు కల్పించింది. ఆయా విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో విద్యార్థులు ముఖాముఖి సంభాషించి, ఆయా కోర్సులలో చేరడానికి తగిన మార్గదర్శనంతో పాటు ఫీజు మినహాయింపు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్వీ నాయకుడి ముందస్తు అరెస్ట్



**వీణవంక, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కరీంనగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్వీ నాయకుడు నరేంగుల శివయాదవ్‌ను పోలీసులు అర్ధరాత్రి ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఖండించారు. ఎలాంటి ఆందోళనకు పిలుపు ఇవ్వని విద్యార్థి నాయకుడిని కేవలం సీఎం పర్యటన కారణంగా అదుపులోకి తీసుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి పర్యటనల సమయంలో ప్రతిపక్ష నాయకులు, విద్యార్థి నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకునే విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే, అభిప్రాయం వ్యక్తం చేసే హక్కులను ప్రభుత్వం కాపాడాలని, శివయాదవ్ అదుపులోకి తీసుకున్న ఘటనపై పోలీసులు వివరణ ఇవ్వాలని గెల్లు శ్రీనివాస్‌యాదవ్ కోరారు.

## అంగన్వాడి టీచర్లను సన్మానించిన బిజెపి నాయకులు

**సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అంగన్వాడి సేవ మిలన్**



**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 30, (తెలంగాణ వాణి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలో అంగన్వాడీ టీచర్లను బుధవారం సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు కోణం విఠల్. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్ లు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో పేద మధ్యతరగతి కుటుంబాలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు కేంద్ర ప్రభుత్వం ముందు వచ్చిన పాలు గుడ్లు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి వారి యొక్క ఆలనా పాలన చూడడంలో అంగన్వాడీ టీచర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వారు అందిస్తున్న సేవలకు గాను సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సన్మానించడం తో పాటు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, నాయకులు రామరాజు, సాయిలు పటేల్, అనిల్ కుమార్, వెంకయ్య, బోలా శంకర్, ఆంజనేయులు, భూషణం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండల ఏపీఎంగా నరసమ్మ బాధ్యతల స్వీకరణ

**ధర్మారం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి )**



ధర్మారం మండలంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) గా గత ఏడాది నుండి ఇక్కడ సమర్థవంతంగా సేవలందించిన డి పోచం పెద్దపల్లి జిల్లా డి ఆర్ డి ఓ కార్యాలయం కు బదిలీ అయినట్టు డి ఆర్ డి ఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్ నరసమ్మ ధర్మారం మండల సెర్ప్ ఏపీఎంగా బదిలీ కాగా ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ నరసమ్మకు కార్యాలయ సిబ్బంది, మహిళ సంఘాలు ఘన స్వాగతం పలికారు.

## వర్షపు నీటి సంరక్షణ పనులపై వీడియో కాన్ఫరెన్స్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
వీబీ-జీ రామ్‌జీ కార్యక్రమాల్లో భాగంగా రెయిన్‌వాటర్ సోక్‌పిట్స్, మ్యాజిక్ సోక్‌పిట్స్, ఫీల్డ్ కుంటల నిర్మాణ పనులపై బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీరాజ్ మంత్రి అనసూయ సీతక్క, కమిషనర్ దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అంతర్గాం ఎంపీడీఓ జి. తిరుపతి, ఎంపీఓ బి. వేణుమాధవ్, ఏపీఓ టి. రమేష్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన పనులపై అధికారులు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

## హాజ్య తండా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం





**డిండి సెప్టెంబర్ 30( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండలంలోని హాజ్య తండ గ్రామపంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ కే. రమణ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ కే రమణ మాట్లాడుతూ ఆహార వైవిధ్యం ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారం పై అవగాహన కల్పించారు. పోషణ ఛాంపియన్ ను గుర్తించాలి అంగన్వాడి సేవలు చురుగ్గా పాల్గొంటున్న సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు మరియు ఇతర క్రియాశీల భాగస్వామ్యం చేసుకొని సేవలు అందించాలి. పోషణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని సంబంధిత సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించాలి. సంబంధిత అధికారులు కార్యక్రమంలో పాల్గొని సామర్థవంతంగా నిర్వహించి పోటీలు కార్యక్రమంలో డాక్యుమెంటేషన్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కే. రమణ, అందరివాడు టీచర్లు సరోజ, జయమ్మ, అచ్చాలి, ద్రౌపతమ్మ, మంగ, జే జయమ్మ, విమల, రమా వెంకట్, పద్మ, సుతి, రామేశ్వరమ్మ, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలపై ఎమ్మెల్యే సమీక్ష

### పట్టణం నుంచి గ్రామాలు, తండాల వరకు ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**దేవరకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న, పెండింగ్ పనులతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టుల మరమ్మతులను వేగవంతం చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను సూచించారు. గ్రామాలు, తండాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర పనులను పూర్తి చేయడంతో పాటు కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, వీధి దీపాలు, సరఫరా సమస్యలను సత్వరం పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పట్టణం నుంచి గ్రామాలు, తండాల వరకు ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయంతో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.

## కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్

### అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: గుడాల సత్యనారాయణ



**హవేలీఘన్‌పూర్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ముట్టడికి ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా సంఘం అధ్యక్షుడు గుడాల సత్యనారాయణను హవేలీఘన్‌పూర్ పోలీసులు బుధవారం సర్ధన గ్రామంలోని ఆయన నివాసంలో ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర పోషించారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని అన్నారు.

## సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారు

- ప్రభుత్వ బకాయిలు చెల్లించాలి..
- కార్మికుల హామీలు అమలు చేయాలి: ఈటల రాజేందర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. గతంలో వేల కోట్ల రూపాయల డిపాజిట్లతో బలంగా ఉన్న సంస్థ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈటల రాజేందర్‌కు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల్లో కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను సరిచేసి సాగునీరు అందించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి విలేకరి):**



కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే సీడీపీ, ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు పంపిన ప్రతిపాదన పత్రాలను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర కృష్ణకు గాంధీ అందజేశారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని గాంధీ పేర్కొన్నారు.

## అల్లి మల్లయ్య ప్రథమ వర్ధంతిలో నాయకులు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్‌లో అల్లి మల్లయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అల్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ--వీరారావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక--ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి--వెంకటేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మని తేజ, కెక్కర్ల ఉష--అశోక్, జక్కుల పద్మ--చందన్, బత్తుల రాజమణి--రమేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్, బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, నాయకులు అమరగొండ శ్రీనివాస్, మెడికల్ భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మకు పెద్ద కుడి చెరువు వద్ద ఏర్పాట్లు చేయాలి

**సీఎంసీ అధికారులకు గుండె గణేష్ ముదిరాజ్ వినతి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**
: మక్త మహబూబ్‌పేట్ 241 డివిజన్ పరిధిలోని మక్త పెద్ద కుడి చెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని బీజేపీ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు సీఎంసీ మియాపూర్ సర్కిల్--48 డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. చెరువు పరిసరాల్లో పారిశుధ్యం, చెత్త తొలగింపు, విద్యుత్ లైటింగ్, తాగునీరు, బతుకమ్మలు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం, మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మక్త మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు జాజెరావు శ్రీనివాస్, కొంచ యాదయ్య ముదిరాజ్, దర్గా



శేఖర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఘోర రోడ్డు ప్రమాదం

### లారీని ఢీకొన్న మరో లారీ.. ఇద్దరు మృతి



**శంకరపట్నం, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులోని జాతీయ రహదారి--563 ఫ్లైఓవర్ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. క్వారీ లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొనడంతో డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను రాజస్థాన్‌లోని బాడ్మేర్ జిల్లా పాబేర గ్రామానికి చెందిన రేవంత్‌సింగ్ (31), ముఖేష్‌సింగ్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో లారీ క్యాబిన్ పూర్తిగా ధ్వంసం కావడంతో మృతదేహాలను వెలికితీయడానికి పోలీసులు చర్యలు చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.
ఘటన స్థలాన్ని ఏఎస్సై కమల, కేశవపట్నం ఎస్సై శేఖర్, హుజూరాబాద్ రూరల్ సీఐ వి.శ్రీనివాస్ పరిశీలించారు. మృతదేహాల వెలికితీతలో హుజూరాబాద్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అంబులెన్స్ సర్వీస్ బృందం సభ్యులు హర్షద్, రిజ్వాన్, షఫీ, సోహెల్, సల్మాన్, షేక్ షఫీ సహకరించగా స్థానికులు అభినందించారు.

## మీ సేవలు ప్రజలు మరువలేనివి

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి విలేకరి)**
: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ డా. ఎం. రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో డీసీపీ ముత్యంరెడ్డి, ఎస్ఐ దామోదర్, ఎస్ఐ పి. బాలరాజ్, ఏఆర్ఎస్ఐ ఆంజనేయులు ఉన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజాసేవలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమని కమిషనర్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ ముత్యంరెడ్డికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున అవార్డు అందజేశారు. కార్యక్రమంలో పలువురు డీసీపీలు, ఏసీపీలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్పనగర్‌లో పోషణ మాసం కార్యక్రమం



**దేవరకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దేవరకొండ మున్సిపాలిటీ 10వ వార్డు అయ్యప్ప నగర్‌లోని 12వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో నిర్మల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఎండీ హర్షద్ అనే ఏడు నెలల బాలుడికి అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వినోద, ఆయమ్మ సులోచన, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం సంగెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించగా, వీబీరాంజీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గత ప్రభుత్వం కృషి చేసిందని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి మందగించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చీటి స్వరూప, ఉపసర్పంచ్ సుదవేణి మహేష్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, డీఆర్‌డీవో పీడీ రఘువరన్, ఏపీడీ సునీత, ఐకేపీ ఏపీఎం సమత, మాజీ సర్పంచ్ జక్కని గణేష్, కార్యదర్శి శేఖర్, నాయకులు సుదవేణి భూమయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

### పౌర హక్కుల పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన



**జగ్గయ్యపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గిరిధవార్ గడ్డం శంకర్ ఆధ్వర్యంలో జగ్గయ్యపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, పౌరుల బాధ్యతలు, సమానత్వం, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని, రాజ్యాంగ విలువలను పాటిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులు చట్టాలు, పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టు హేమలత--వీరన్న, జీపీఓ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సప్నప్రియ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జగ్గయ్యపల్లి గ్రామ ప్రజల్లో పౌర హక్కులు, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించే దిశగా నిర్వాహకులు కృషి చేశారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారంతా పౌర హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు

## దళితుల హామీలను అమలు చేయాలి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పుల్లూరి కుమార్ మాదిగ**



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దళితుల అభ్యున్నతికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కుమార్ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. కరీంనగర్‌లో నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రిని కుమార్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి దళితుల సంక్షేమం, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలట్‌గా అమలు చేసిన దళితబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి లబ్ధిదారులకు సహకారం అందించాలని కోరారు. దళిత యువతకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు కుమార్ మాదిగ తెలిపారు.

## జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు విడుదల చేయాలి

**గాంధీ జయంతి రోజున పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలి: టీయూడబ్ల్యూజే 143**

**దేవరకొండ, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



జర్నలిస్టులకు వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలని టీయూడబ్ల్యూజే 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరకొండతో పాటు అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహాల ఎదుట పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించి ప్రభుత్వానికి పోస్టుకార్డులు పంపాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలని, ఈజేహెచ్ఎస్ పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ అక్టోబర్ 2న జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆంజనేయులు యాదవ్ కోరారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నేమురి భూమయ్య

### పార్టీ సేవలకు గుర్తింపుగా కీలక బాధ్యతలు

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**



కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా కోరుట్లకు చెందిన నేమురి భూమయ్య నియమితులయ్యారు. ఈ మేరకు గాజంగి నందయ్య ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో కోరుట్ల మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా భూమయ్య పనిచేశారు. పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్‌రావు, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌కు భూమయ్య కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## సంకల్ప అభియాన్‌లో రక్తదానం



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి):**
సేవ్ సంకల్ప అభియాన్‌లో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణంలోని రేణి ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి అనూప్‌రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, పార్లమెంట్ కన్వీనర్ సదాశివ్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు దోనికెల నవీన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఆవునూరి రాజు, పందిరి నాగరాజు, కోరుట్ల పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు దమ్మ సంతోష్‌రెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నగర కార్యదర్శిగా ఇస్లావత్ మహేష్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కొండ మల్లేపల్లి శాఖ నూతన నగర కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా ఇస్లావత్ మహేష్‌ను నియమించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నల్లగొండ జిల్లా సంఘటన మంత్రి ఎడ్ల నరేష్ తేజ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాల పెంపునకు ఏబీవీపీ కృషి చేస్తోందన్నారు. అనంతరం పలు కళాశాలల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ సెక్రటరీలుగా నూతనగంటి గణేష్, రామావత్ లక్ష్మణ్, రామావత్ అజయ్, ముష్టిపల్లి అజయ్, రోజా, కావేరి; వైస్ ప్రెసిడెంట్లుగా మౌనిక, మల్లీశ్వరి, శిరీష, కార్తీక్, మధు, అఖిల్; గర్ల్స్ ఇన్‌చార్జిగా ఆర్.వాణి, స్టూడెంట్స్ ఫర్ సేవగా బి.శిరీష, క్రీడల కన్వీనర్‌గా ఆర్.సిద్ధు ఎంపికయ్యారు. కార్యక్రమంలో యలమల గోపీచంద్, ఎండీ సర్ఫరాజ్, గోవింద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. కోటి 82 లక్షల గంజాయి పట్టివేత.

ఒకేరోజు కోటి 82 లక్షల విలువైన 365 కేజీల నిషేధిత గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో భద్రాచలం ఎక్సైజ్ సిబ్బందితో పాటు, డీటీఎఫ్ కొత్తగూడెం సిబ్బంది, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం సిబ్బంది పాల్గొన్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి వి. సోమిరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం వీరభద్ర ఫంక్షన్ హాల్ సమీపంలో భద్రాచలం, కొత్తగూడెం అధికారులు వాహన తనిఖీలు చేపట్టగా, కేజీల గంజాయి లభ్యం



# 44 ఏళ్ల నిరీక్షణకు తెర..

### మహిళల హాకీ ఫైనల్లో భారత్..!



**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల్లో జయభేరి మోగిస్తున్న భారత మహిళల హాకీ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. లీగ్ దశ నుంచి దుమ్మురేపిన టీమిండియా సెమీఫైనల్లో దక్షిణ కొరియాను చిత్తు చేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. తద్వారా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ పసిడి పోరుకు సిద్ధమైంది భారత్. కీలకమైన ఈ మ్యాచ్‌లో ఇషికా ఔదరీ, కెప్టెన్ సలీమా టెటె చెరో గోల్‌తో రాణించారు.

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత మహిళల హాకీ జట్టు స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచింది. తొలి రౌండ్ నుంచి అదరగొట్టిన టీమిండియా బుధవారం సెమీఫైనల్లో దక్షిణా కొరియాను నిలువరించింది. పటిష్టమైన కొరియాపై 2-0తో గెలుపొందిన భారత్.. 44 ఏళ్ల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఫైనల్లో అడుగుపెట్టింది.

చివరగా 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన క్రీడల్లో పసిడి పతకం సాధించింది మహిళల జట్టు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు సలీమా టెటె సారథ్యంలోని భారత బృందం సంచలన ఆటతో ప్రత్యర్థులను మట్టికరిపించింది. బుధవారం దక్షిణ కొరియాపై ఇషికా చౌదరీ 44వ నిమిషంలో.. కెప్టెన్ సలీమ 48వ నిమిషంలో గోల్ చేయగా.. ఉమెన్ ఇన్ సాఫ్రాన్ దర్జాగా ఫైనల్ చేరింది. స్వర్ణం కోసం డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను టీమిండయా ఢీకొట్టనుంది.

### ఐపీఎల్ టు ఐఎల్‌టీ20..

# ముంబై హెడ్‌కోచ్‌గా బౌచర్..!



**ముంబై:** ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ మాజీ హెడ్‌కోచ్ మార్క్ బౌచర్ మరోసారి కీలక బాధ్యతలు చేపట్టనున్నాడు. గతంలో ముంబై ఫ్రాంచైజీతో కొనసాగిన ఈ వెటరన్ క్రికెటర్ ఇంటర్నేషనల్ టీ20లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఎంపికయ్యాడు. దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ మార్క్ బౌచర్‌ను మరోసారి హెడ్‌కోచ్ పదవి వరించింది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు రెండు సీజన్ల(2023, 2024) కోచ్‌గా వ్యవహరించిన బౌచర్ ఈసారి.. సిస్టర్ ఫ్రాంచైజీని దిశా నిర్దేశం చేయనున్నాడు. ఇంటర్నేషనల్ టీ20లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రధాన కోచ్‌గా బౌచర్ నియమితులయ్యాడు. భారత్‌కు చెందిన రాబిన్ సింగ్ స్థానంలో అతడు వచ్చే సీజన్ నుంచి ఎంఐకి కోచింగ్ ఇవ్వనున్నాడు. సుదీర్ఘ అనుభవమున్న బౌచర్‌ను ఎంఐ ఎమిరేట్స్‌కు దిశా నిర్దేశం చేయనున్నాడనే విషయాన్ని ముంబై యాజమాన్యం బుధవారం ప్రకటించింది. రాబిన్ సింగ్ హయాంలో 2024లో తొలిసారి ఐఎల్‌టీ20లో ఛాంపియన్‌గా నిలిచింది ఎంఐ ఎమిరేట్స్. 2025-26 ఎడిషన్‌లోనూ ఫైనల్ చేరింది. కానీ, డెజర్ట్ వైపర్స్ చేతిలో ఓటమితో రెండో టైటిల్ చేజార్చుకుంది. దాంతో.. ఎంఐని మళ్లీ ట్రోఫీల బాట పట్టించేందుకు బౌచర్ వ్యూహాలు సిద్ధం చేయనున్నాడు. ఐపీఎల్‌లో ముంబై కోచ్‌గా విమర్శలు ఎదుర్కొన్నాడు బౌచర్. ఐదుసార్లు జట్టును విజేతగా నిలిపిన రోహిత్ శర్మను కాదని.. భవిష్యత్ కోసమంటూ హర్దిక్ పాండ్యాను ముంబై కెప్టెన్‌గా ప్రకటించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.

# విండీస్ విధ్వంసం..

### టీమిండియా ముందు 406 పరుగుల టార్గెట్!

### విండీస్ 405/7తో రికార్డు స్కోరు

### భారత్ ముందు 406 పరుగుల లక్ష్యం

### క్యాంప్‌బెల్, హోప్, జంగూ సెంచరీలు

### తొలిసారి 400 దాటిన విండీస్ స్కోర్

### కుల్దీప్, జడేజా, బ్రార్‌కు రెండేసి వికెట్లు



**న్యూఢిల్లీ:** రెండో వన్డేలో వెస్టిండీస్ బ్యాటర్లు చెలరేగిపోయారు. భారత బౌలర్లపై విరుచుకుపడి పరుగుల వరద పారించారు. అమీర్ జంగూ (114), షై హోప్ (104), జాన్ క్యాంప్‌బెల్ (101) సెంచరీలతో అదరగొట్టడంతో విండీస్ 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 405 పరుగులు చేసింది. వన్డేల్లో ఆ జట్టుకు ఇదే అత్యధిక స్కోరు. తొలిసారి 400 పరుగుల మార్కును దాటింది. ఇంతకుముందు విండీస్ అత్యధిక స్కోరు 389 పరుగులు. 2019లో ఇంగ్లండ్‌పై సెయింట్ జార్జ్‌లో ఆ స్కోరు చేసింది. ఇప్పుడు ఆ రికార్డును విండీస్ బద్దలు కొట్టింది. క్యాంప్‌బెల్ మొదటి నుంచే దూకుడుగా ఆడాడు. 68 బంతుల్లో 101 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. పవర్‌ప్లే ముగిసేసరికి విండీస్ 96/1తో నిలిచింది. క్యాంప్‌బెల్ కేవలం 65 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. అయితే 101 పరుగుల వద్ద గుర్నూర్ బ్రార్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

హోప్‌కు రెండు క్యాచ్‌లు చేజారడం కలిసొచ్చింది. 15, 27 పరుగుల వద్ద భారత ఫీల్డర్లు అవకాశాలు వదిలేశారు. ఆ తర్వాత హోప్ చెలరేగాడు. 94 బంతుల్లో 104 పరుగులు చేశాడు. జంగూ కూడా వేగంగా బ్యాట్ ఝుళిపించాడు. 77 బంతుల్లో 114 పరుగులు సాధించాడు. దీంతో ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో ముగ్గురు సెంచరీలు చేసిన జట్టు జాబితాలో విండీస్ చేరింది. క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇది ఆరోసారి.




## బిజినెస్ Business

### ఏటీఎం లావాదేవీల నుంచి ఎల్పీజీ సబ్సిడీ వరకు..

# అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్

### అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న పలు ఆర్థిక మార్పులు

### రూ.2000 దాటిన వ్యాపార యూపీఐ లావాదేవీలపై కొత్త ఫ్రేమ్‌వర్క్

### సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ కోసం బయోమెట్రిక్ ఆధార్ తప్పనిసరి

### ఎస్‌బీఐ శాలరీ ఖాతాదారులకు ఏటీఎం ఉచిత లావాదేవీల పరిమితిలో కోత

### పన్ను చెల్లింపుదారులకు గడువు పొడిగించిన సీబీడీటీ



**న్యూఢిల్లీ:** అక్టోబర్ నెల గురువారం నుంచి ప్రారంభం కానుండగా, సామాన్యుల ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపే పలు కీలక నిబంధనలు అమల్లోకి రానున్నాయి. బ్యాంకింగ్, పన్నులు, పొదుపు పథకాలు, వంటగ్యాస్ వంటి అనేక రంగాల్లో ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులు, పన్ను చెల్లింపుదారులు ఈ కొత్త నియమాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం.

#### యూపీఐ, పన్నుల విధానాల్లో మార్పులు

ఈ మార్పులలో ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)కి సంబంధించి కొత్త నిబంధన అమల్లోకి వస్తోంది. రూ.2,000 మించిన వ్యాపార (మర్చంట్) లావాదేవీలపై కొత్త 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) ఫ్రేమ్‌వర్క్‌ను వర్తింపజేయనున్నారు. అయితే, ఈ ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేయబోరని, వ్యక్తిగత లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని స్పష్టతనిచ్చారు.

మరోవైపు, పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఊరట కల్పించింది. 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి గాను, ట్యాక్స్ ఆడిట్ రిపోర్ట్ దాఖలు గడువును అక్టోబర్ 21కి, ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) ఫైలింగ్ గడువును నవంబర్ 21కి పొడిగించింది.

#### ఎల్పీజీ, ఎస్‌బీఐ ఏటీఎం నిబంధనలు

గృహ వినియోగదారులకు సంబంధించి ఎల్పీజీ సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పు రాబోతోంది. అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ ధరపై గ్యాస్ సిలిండర్ పొందాలంటే తప్పనిసరిగా బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయని వారు మార్కెట్ ధరకు సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కూడా తన నిబంధనలను సవరించింది. శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో అందించే నెలవారీ ఉచిత లావాదేవీల సంఖ్యను 10 నుంచి 5కి తగ్గించింది. ఈ పరిమితి ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు రెండింటికీ వర్తిస్తుంది. 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాలకు నెలకు నాలుగు ఉచిత నగదు విత్‌డ్రాలు కొనసాగుతాయి. ఆ తర్వాత చేసే ప్రతి విత్‌డ్రాపై రూ.15తో పాటు జీఎస్టీ విధిస్తారు.

#### ఇతర కీలక మార్పులు

వీటితో పాటు, ప్రవాస భారతీయుల నుంచి ఆస్తులు కొనుగోలు చేసేవారు టీడీఎస్ కోసం ప్రత్యేకంగా ఉపయోగించుకోవచ్చు. 'నేషనల్ పెన్షన్ సిస్టమ్' (ఎన్‌పీఎస్)లో కొత్తగా చేరేవారికి రూ.200 ఆన్‌బోర్డింగ్ ఛార్జీ అమల్లోకి వస్తుంది.

### వరుసగా మూడో రోజూ

# నష్టాల్లో మార్కెట్లు..

### సెన్సెక్స్ 48 పాయింట్లు డౌన్

### 95.75 పాయింట్లు పతనమై 22,620 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ

### మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు లాభాల్లో

### చమురు ధరల పెరుగుదలతో ఆందోళనలు

### లాభాల్లో రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మీడియా రంగ సూచీలు

### ఇన్వెస్టర్లను ఇంకా వెంటాడుతున్న చమురు ధరల భయాలు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అమెరికా-ఇరాన్ చర్చల్లో పురోగతి ఉంటుందన్న ఆశలు తగ్గడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది.

బుధవారం సెన్సెక్స్ 48.78 పాయింట్లు నష్టపోయి 72,480.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 95.75 పాయింట్లు పడిపోయి 22,620.45 వద్ద స్థిరపడింది.

నిఫ్టీకి 22,600-22,550 స్థాయి తక్షణ మద్దతుగా ఉంటుందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 22,500 కంటే దిగువన నిలకడగా ట్రేడైతే 22,300 స్థాయికి పడిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. 22,800 వద్ద తక్షణ నిరోధం ఉందని చెప్పారు.

హెల్త్‌కేర్, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్, మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్, బీఎస్ఈ తదితర షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే విస్తృత మార్కెట్‌లో కొంత స్థిరత్వం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.02 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.27 శాతం లాభపడ్డాయి. రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మీడియా రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి. హెల్త్‌కేర్, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్ రంగాలు వెనుకబడ్డాయి. చమురు ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు మళ్లీ పెరిగాయని నిపుణులు తెలిపారు. దీని ప్రభావం కంపెనీల ఆదాయాలు, ఆర్థిక వృద్ధిపై పడొచ్చన్న భయాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్థూల ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చే వరకు బలమైన ఆర్థిక ఫలితాలు ఉన్న కంపెనీలపైనే ఇన్వెస్టర్లు దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు.

# అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

### 'నో యూపీఐ డే' నిరసనను విరమించుకున్న వ్యాపార సంఘాలు

### నిర్మలా సీతారామన్‌తో వ్యాపార ప్రతినిధులు భేటీ తర్వాత నిర్ణయం

### వ్యాపారుల సమస్యలను పరిశీలిస్తామని కేంద్రం భరోసా

### రూ.2,000 పైన యూపీఐపై 0.4 శాతం ఫీజు ప్రతిపాదన నేపథ్యంలో తొలుత నిరసనకు పిలుపు

### అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉన్న కొత్త ఫీజు




**న్యూఢిల్లీ:** యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి.

వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు.

చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.

ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇదిలా ఉండగా.. రూ.2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది.

మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ.2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ.2,000లోపే ఉన్నాయి.



# ఊర్వశి రౌతేలా వర్సెస్ ఏఐ కంపెనీ

# రూ.7 వేల కోట్ల దావా

## సీఈఓ ఘాటు కౌంటర్‌తో రచ్చ!

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా పేరు ఇప్పుడు సినిమాల కంటే ఓ అంతర్జాతీయ టెక్ వివాదంతో హాట్ టాపిక్‌గా మారింది. లాస్ ఏంజెల్స్‌కు చెందిన ఓ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఊర్వశి బృందం ప్రకటించింది. తన అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలు, వీడియోలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించారనేది ఆమె బృందం ఆరోపణ. ఈ వ్యవహారంలో నష్టపరిహారంగా సుమారు రూ.7,000 కోట్లు కోరుతున్నట్లు తాజాగా వెల్లడించింది..ఊర్వశి రౌతేలా బృందం సోషల్ మీడియాలో చేసిన ప్రకటనతో ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఊర్వశి బృందం ఏఐ సంస్థలకు గట్టి హెచ్చరిక చేసింది. ఎవరైనా తమ సొంత ఏఐ సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చని, తమ బ్రాండ్‌ను అభివృద్ధి చేసుకోవచ్చని.. అయితే అనుమతి లేకుండా ఊర్వశి రౌతేలా పేరు, గుర్తింపు, చిత్రాలను తమ వ్యాపార ప్రయోజనాల్లో ఉపయోగించకూడదని స్పష్టం చేసింది.ప్రత్యేకంగా సెలబ్రిటీల పేరు, రూపం, వీడియోలు, డిజిటల్ గుర్తింపును ఏఐ ఆధారిత వాణిజ్య కార్యకలాపాల్లో ఉపయోగించే విషయంలో అనుమతి, హక్కులు వంటి అంశాలు ఎంత కీలకమో ఈ వివాదం మరోసారి చర్చకు తెచ్చింది.మరోవైపు ఊర్వశి బృందం చేసిన ఆరోపణలపై సంబంధిత ఏఐ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ షీరాజ్ హసన్ స్పందించారు. రూ.7,000 కోట్ల క్లెయిమ్‌ను ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఊర్వశి గతంలో తమ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూను ప్రస్తావిస్తూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బాలీవుడ్ భవిష్యత్తుపై ఆమె చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. ఆ ఇంటర్వ్యూలో ఏఐ వల్ల బాలీవుడ్ ఎదుర్కొంటున్న మార్పులపై ఊర్వశిని ప్రశ్నించగా.. ఆమె సమాధానంపై ఇప్పుడు షీరాజ్ హసన్ స్పందించారు. తమ సంస్థ ఆమె నోట మాటలు చెప్పించలేదని, ఏఐ, వినోద రంగ భవిష్యత్తు గురించి మాట్లాడే ముందు టెక్నాలజీపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు.వినోద రంగ భవిష్యత్తు ఏఐ సినిమాలు, డిజిటల్ నటీనటులు, వర్చువల్ పాత్రల వైపు సాగుతుందని షీరాజ్ హసన్ తన స్పందనలో పేర్కొన్నారు. వయసు పెరగని డిజిటల్ పాత్రలు, అనేక భాషల్లో పనిచేసే వర్చువల్ స్టార్స్ వంటి సాంకేతిక పరిణామాలు రానున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే ఈ స్పందనకు సంబంధించి ఊర్వశి బృందం నుంచి తదుపరి అధికారిక సమాధానం వెలువడిందా అనే దానిపై ప్రస్తుతం స్పష్టత లేదు. దీంతో ఇరు వర్గాల ప్రకటనలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.

## తప్పు సినిమాది కావచ్చు

# పరిశ్రమది కాదు!

### హీరోయిన్ల చిత్రీకరణపై నటి అమలా పాల్ కీలక వ్యాఖ్యలు

సినిమాల్లో హీరోయిన్లను అభ్యంతరకరంగా చిత్రీకరిస్తున్నారనే విమర్శలపై ప్రముఖ నటి అమలా పాల్ స్పందించారు. కొన్ని సినిమాల్లో మహిళా పాత్రలను చూపించే తీరును ఆధారంగా చేసుకుని మొత్తం చిత్ర పరిశ్రమను నిందించడం సరికాదని అభిప్రాయపడ్డారు. అలాంటి చిత్రీకరణకు ఆయా సినిమాల దర్శకులు, చిత్రబృందాల ఆలోచనా విధానమే కారణమవుతుందని పేర్కొన్నారు.

కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్--2026'లో పాల్గొన్న అమలా పాల్.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో కథానాయికల పాత్రలు, మహిళా ప్రాధాన్య సినిమాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రతి చిత్ర పరిశ్రమ నుంచి మంచి మహిళా ప్రాధాన్య కథలు వస్తున్నాయని, అందువల్ల ఏదో ఒక సినిమాలో మహిళా పాత్రను చూపించిన తీరును మొత్తం పరిశ్రమకు ఆపాదించడం తగదన్నారు. "మొత్తం పరిశ్రమను నిందించాలని నేను అనుకోవడం లేదు. సమస్య ఉంటే అది ఒక సినిమాకు లేదా ఆ దర్శకుడి ఆలోచనా విధానానికి సంబంధించినదై ఉంటుంది. ఇప్పుడు ప్రతి పరిశ్రమలోనూ మహిళలకు ప్రాధాన్యమున్న మంచి సినిమాలు వస్తున్నాయి" అని అమలా పాల్ పేర్కొన్నారు. దాదాపు 15 ఏళ్ల సినీ ప్రయాణంలో తాను మూసధోరణి పాత్రలకు భిన్నంగా ఉండే కథలను ఎంచుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. 2019లో వచ్చిన 'ఆడై'లో తాను పోషించిన పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తెలుగులో ఈ చిత్రం 'ఆమె' పేరుతో విడుదలైంది. 'ఆడై'లో నటించే సమయంలో తన సినీ జీవితంపై ఆ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న భయం ఉండేదని అమలా పాల్ చెప్పారు. అలాంటి పాత్రలే వరుసగా వస్తాయే-ఽమోనన్న ఆందోళన కూడా కలిగిందన్నారు. అయితే ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే అది తన సినీ జీవితంలో తీసుకున్న అత్యంత ధైర్యమైన నిర్ణయాల్లో ఒకటిగా అనిపిస్తోందని తెలిపారు.

అదే సమయంలో ఇప్పుడు మళ్లీ 'ఆడై' తరహా సినిమా చేయమంటే బహుశా చేయలేనేమోనని వ్యాఖ్యానించారు. చిత్ర పరిశ్రమలో మహిళలు తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, మహిళా ప్రాధాన్య కథలు పెరుగుతున్న తీరు భవిష్యత్తుపై మరింత ఆశ కలిగిస్తోందని అమలా పాల్ పేర్కొన్నారు.





# శ్రీలీల బాలీవుడ్ తెరంగేట్రానికి ముహూర్తం ఎప్పుడు?

టాలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీలీల బాలీవుడ్‌లో ఎంత త్వరగా ఇంట్రడ్యూసై కెరీర్ బిల్డ్ చేసుకుందామా అనుకుంటే అంతంత వెనక్కు వెళుతోంది డెబ్యూ ఫిల్మ్. 2024లో మొదలు పెట్టిన మ్యూజికల్ లవ్ స్టోరీ ఇప్పటికీ పూర్తి కాలేదు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కుతోన్నఈ మూవీని గత ఏడాది దీపావళికే తీసుకొస్తామన్నారు కానీ ఈ ఏడాది దీపావళికి కూడా వచ్చేట్లుగా లేదు. కార్తీక్ ఆర్యన్ ఇతర కమిట్మెంట్స్ వల్ల ఈ సినిమా షూట్ పోస్ట్ పోన్ అవుతూ వస్తుంది. ఇటీవల కబీర్ ఖాన్ సినిమా షూటింగ్‌లో కార్తీక్ ఆర్యన్ గాయపడంతో షూటింగ్స్‌కు బ్రేక్ ఇచ్చాడు. కోలుకుని తిరిగి వచ్చాక.. అనురాగ్ బసు మూవీ షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్ అండ్ శ్రీలీలపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు డైరెక్టర్. తు మేరీ జిందగీ హై టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ మూవీ ఈ ఏడాది కూడా రిలీజ్ కావడం కష్టమేనన్న టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ ప్రాజెక్ట్ వల్ల వైరల్ వయ్యారీ కూడా అజిత్ మూవీని వదిలేసుకున్నట్లు టాక్. అజిత్64వ మూవీకి శ్రీలీల ఫిక్సైంది. డేర్ డెవిల్ నవంబర్ 2 నుండి షూటింగ్ మొదలు కానుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ ప్లేసులోకి ఆషికా రంగనాథ్ నేమ్ పరిశీలిస్తున్నట్లు బాలీవుడ్ బజ్. ఇక ధనుష్‌తో నటిస్తున్న ఓమ్ దసరా రేసు నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస ఫ్లాప్స్ టేస్ట్ చేయడంతో వైరల్ వయ్యారీని లైట్ తీసుకుంటున్నారు మేకర్స్.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న

# 'ది ప్యారడైజ్' టీమ్!

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో పాటు 'ది ప్యారడైజ్' చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. సినిమా సక్సెస్ కావడంతో పాటు, ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతగా టీమ్ అంతా కలిసి విజయవాడకు పయనమయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ఇటీవల భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. తొలి రోజే రూ.80 కోట్లకు పైగా వసూలు చేసి నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా 'ది ప్యారడైజ్' సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ చేరుకున్న నానికి ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఘన స్వాగతం పన్నారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరియు చిత్ర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు నానికి వేదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలు మరియు తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయకిగా నటించగా, మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో ప్రేక్షకులను అలరించారు.






Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com